విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా
శనివారం 8 మార్చి, 2025 4 పేజీలు

పాఠశాలల్లో పార్కులకు,
క్రీడా మైదానాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం

మంత్రి నారాయణ

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: నగరంలోనిఅన్ని పార్కులను ఆధునీకరించి పూర్వ వైభవం తీసుకొస్తున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. నెల్లూరు నగరంలోని 5 డివిజన్ సత్యనారాయణ పురంలోని ఎస్వీఆర్ పార్కు, 14వ డివిజన్ ఏసీ నగర్ లోని మాగుంట సుబ్బారామిరెడ్డి పార్కులో ఏర్పాటు చేసిన జిమ్ ఎక్విప్మెంట్, క్రీడా సామాగ్రి, అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19 మధ్యలో తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దామని, అనంతరం వచ్చిన ప్రభుత్వం పార్కులను పట్టించుకోకపోవడంతో క్రీడా సామాగ్రి, పరికరాలు పనికి రాకుండా మూలకు చేరాయని చెప్పారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అప్గ్రేడ్ చేసి అత్యాధునిక వసతులతో చిన్నారులకు ఆనందం, ఆహ్లాదం పంచే విధంగా తయారు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే పార్కుల్లో ఏర్పాటుచేసిన క్రీడా సామగ్రితో చిన్నారులు ఆనందంగా కేరింతలు కొడుతూ ఆడుకోవడం మనసుకు చాలా సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. జూన్ 12లోగా పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి నగరంలోని అన్ని పార్కులను కూడా అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పార్కులను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. నెల్లూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి కోసం ఈ నెలాఖరులోగా 165 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయనుందని, ఆ మేరకు పనులు ప్రారంభించేందుకు సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులతో కూడా మాట్లాడినట్టు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెడితే క్రిమినల్ కేసులు: కలెక్టర్

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, సంబంధిత రైస్ మిల్లర్ల పై క్రిమినల్ కేసులు పెట్టాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కు సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర ను రైతు కు చెల్లించాల్సిందేనన్నారు. అంతకంటే తక్కువకు కొనుగోలు చేస్తే ఆయా దళారులు, వ్యాపారుల పై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. మిల్లర్లు పై కేసులు పెట్టే వరకు పరిస్థితి ని తీసుకురావద్దన్నారు. రైతులు, వ్యాపారులు ఉభయులు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఉన్నదన్నారు. జిల్లాలోని 105 రైస్ మిల్లుల వద్ద సచివాలయ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామన్నారు. రాబోయే నాలుగు రోజుల్లో బ్యాంక్ గ్యారెంటీలు చూపించాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. గోనెసంచులను అందుబాటులో ఉంచాలన్నారు. బ్యాంక్ గ్యారెంటీలు చూపి వెంటనే కొనుగోళ్లు ప్రారంభించిన వారికి ప్రభుత్వం తరఫున సహకారం ఉంటుందన్నారు. అంతిమంగా ఆరుగాలం శ్రమించి కష్టించే రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఎస్ఒ అంకయ్య, పౌర సరఫరాల సంస్థ డియం అర్జున్ రావు, వివిధ రైస్ మిల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేతన్నల కోసం టెక్స్‌టైల్ పార్క్ నిర్మించండి

- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: సుప్రసిద్ధ పాటూరు జరీ చీరలు తయారఅయ్యే కోవూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవడం భగవత్ సంకల్పం అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి శుక్రవారం ఆమె శాసనసభలో ప్రస్తావించారు. గతంలో సంగీత స్వరాలలా వినిపించే మగ్గాల చప్పుళ్ళు గత ప్రభుత్వ నిర్వాకాలతో మోగబోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక నేతన్నలలో మళ్ళీ ఆశలు చిగురించాయని మంత్రి లోకేష్ మంగళగిరిలో చేనేతల సంక్షేమం కోసం చేపట్టిన విన్నూత్న పథకాలు రాష్ట వ్యాప్తంగా విస్తరింప చేయాలని కోరారు. కోవూరు నియోజకవర్గంలోని పాటూరు పరిసర గ్రామాలలో పద్మశాలి, దేవాంగ, కైకాల, తొగట లాంటి 9 ఉప కులాల వారు 40 వేల వరకు వున్నారని చేనేత వృత్తి పై ఆధారపడి జీవనం సాగించే నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 76 లక్షలతో మంజూరైన మిని క్లస్టర్ లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాన 20 లక్షలు విడుదల అయ్యాయన్నారు. అందుకు సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నేతన్నలను ఆర్థికంగా ఆదుకునే చేనేత సహకార సొసైటీలు రాష్ట వ్యాప్తంగా 45 ఏర్పాటు కాగా కోవూరు నియోజకవర్గంలో 3 వున్నాయని వారికి ముడి సరకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. చేనేత రంగంలో అత్యాధునిక డిజైన్లకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి కోవూరు ప్రాంతంలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల ప్రయోజనార్ధం నిర్మించ తలపెట్టిన చేనేతభవనానికి సంబంధించిన స్థలం ఆక్రమణకు గురై వుందని దాన్ని అక్రమార్కుల చెర నుంచి విడిపించి కోవూరు నియోజకవర్గంలో చేనేత భవనం నిర్మించాలని ఆమె అభ్యర్థించారు. ఆరోగ్య భీమాతో పాటు చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీల పురోగతిపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు శాసనసభలో అడిగిన ప్రశ్నకు రాష్ట చేనేత శాఖా మంత్రి సవిత సమాధానమిస్తూ హామీలకు సంబంధించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. చేనేత కార్మికులకు ఎన్‌హెచ్‌డిసి ద్వారా సబ్సిడీ రుణాలతో పాటు 50 సంవత్సరాలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సదుపాయం కలిపించినట్టు వివరించారు.

బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయాలపై నిలదీసిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: బడ్జెట్ లో ఉద్యోగులకు,పేద ప్రజలకు ఎలాంటి భరోసా దక్కలేదనిఏపీ శాసనమండలిలో కూటమి ప్రభుత్వంపై నిప్పులు చేరిగిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యంగా ఉద్యోగులకు ఎన్నికల సమయంలో పెద్ద ఎత్తున కూటమి నేతలు హామీలు గుప్పించారని అయితే ఈ రోజు బడ్జెట్‌లో ఉద్యోగులకు ఎలాంటి నిధుల కేటాయింపులు జరపకుండా వారిని ప్రభుత్వం నిలువునా దగా చేసిందన్నారు. ఉద్యోగులకు ఇస్తామన్న ఐఆర్, డిఏ అమలు చేయడంలో జాప్యం ఎందుకనిపిఆర్ సి అమలు చేసేందుకు.. కమిటీ వేస్తామని చెప్పి ఇప్పటివరకు కమిటీ వేస్తున్నట్లు ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయకపోవడం ఉద్యోగులను మోసం చేయడమేనాన్నారు. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వైసీపీ ప్రభుత్వం ఐఆర్, పిఆర్‌సి అమలుచేసి ఉద్యోగులకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ లెక్కల్లో ఉద్యోగులకు సంబంధించిన చెల్లింపుల్లో 8 కోట్ల రూపాయలను తగ్గించి. చూపించారని ఇది ఎలా సాధ్యమని.. ఉద్యోగులు కూడా దీనిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. డిఏ, పిఆర్‌సి బకాయిలు, పీఫ్ , ఏపీజీఎల్ఐ బకాయిలను క్లియర్ చేస్తామని. ఎక్కడ బడ్జెట్ కేటాయింపుల లెక్కల్లోఉద్యోగులకు ఎక్కడ హామీ దక్కలేదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు చేసి ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు దిశగాచర్యలు చేపట్టాలని కోరారు. అలాగే 2004 సెప్టెంబర్ ఒకటికి ముందు ఏపీలో 11 వేల మంది ఉద్యోగుల నియామకం జరిగిందని వారందరికీ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం. సీపీస్ రద్దు చేసి ఓపిస్ పెన్షన్స్ స్కీమ్ అమలు చేయాలని స్పీకర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. 90 శాతం ప్రక్రియ పూర్తయిన 7 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను. ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని కోరారు. వారిని రెగ్యులరైజ్ చేసినప్పటికీ ప్రభుత్వం మీద ఎలాంటి ఆర్థిక భారం పడదనిగత ప్రభుత్వంలో వారి వేతనాలను కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి గణనీయంగా పెంచారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభు త్వం కాంట్రాక్ట్ ఉద్యోగులను పట్టించు కోని వారిని.రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి లకు సంబంధించి. ఆరు క్వార్టర్స్ బకాయిలు చెల్లించాల్సి ఉందని వాటిని తక్షణమే చెల్లించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వ చర్యలు మూలంగా వాలంటీర్లు అందరూ రోడ్డున పడ్డారని వారందరికీ నిరుద్యోగ భృతి అందించడం. లేదా వారికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డ నిధి ఇస్తామని అటు మహిళలను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందన్నారు.గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసరా చేయూత పథకాలతోమహిళలను ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. తక్షణమే కూటమి ప్రభుత్వం ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేసి.. మహిళలను ఆదుకోవాలని కోరారు. 2023-24 ఏడాదిలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్ని పథకాలను అమలు చేసి కూడా.. కేవలం 73 వేల కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు చేస్తే..2024-25 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ఎలాంటి పథకాలు అమలు చేయకుండా 98 వేల కోట్ల రూపాయల అప్పులు చేసిందని ఆరోపించారు. అలాగే 2025-26 కు 1లక్ష 4 వేల కోట్ల రూపాయల అప్పును బడ్జెట్లో చూపడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పై అవగాహన

విశాలాంధ్ర-ఉలవపాడు: మండల పరిధిలోని చాగల్లు గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ లావణ్య, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్రావు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ నెల్లూరు పాల్గొనడం జరిగినది. వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తేమశాతాన్ని 17 శాతం ఉంటే ప్రతి రైతు ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కనీస మద్దతు ధర 75 కేజీలు బస్తా 1740గా గవర్నమెంట్ నిర్ణయించడం జరిగినది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరుచున్నాము అని మండల వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి కోరడమైనది.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పిన సెన్సోడైన్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: మహా కుంభ్‌లో 1 రోజులో 27,396 దంత పరీక్షలు పూర్తి చేసి వరల్డ్ ఓరల్ హెల్త్ డే క్యాంపెయిన్ చక్కని నోటి ఆరోగ్యం ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ఉచిత దంత పరీక్షా పరికరాల ద్వారా మెరుగైన అవగాహనను నిర్ధారిస్తుంది ఈ రికార్డు సెన్సోడైన్ ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ ప్రచారానికి నాంది పలికింది. ఇది మెరుగైన ఓరల్ హెల్త్ వైపు వ్యక్తులు మొదటి అడుగు వేయమని ప్రోత్సహించే లక్ష్యాన్ని కలిగి ఉంది. ఒక దశాబ్ద కాలంగా, సెన్సోడైన్ వినియోగదారులకు దంతాల సెన్సిటివిటీని ముందుగానే గుర్తించి పరిష్కరించుకునే సాధికారత కల్పిస్తూ, భారతదేశం వ్యాప్తంగా "చిల్ టెస్ట్"లను నిర్వహించింది. ఈ ప్రయత్నం లక్షలాది మంది తమ దంతాల పరిస్థితిని తెలుసుకునేందుకు, సకాలంలో సమస్యను పరిష్కరించుకుని, మళ్లీ తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదించేందుకు సహాయపడింది- మొత్తం మీద వారి జీవన నాణ్యతను మెరుగుపరచింది మహా కుంభ్‌లో స్క్రీనింగ్‌లను దాదాపు 2000 ప్రమోటర్ల అంకితభావంతో కూడిన బృందం, ఎ డెంటల్ ఫ్రెండ్ మరియు స్మైల్ తో సహకారంతో మొబైల్ టెక్నాలజీని ఉపయోగించుకుంది. ఈ ప్రక్రియను పర్యవేక్షించడా నికి నిపుణుల ప్రశ్నలను పరిష్కరించడానికి 30 మందికి పైగా ఐడీఏ -లో సభ్యత్వం ఉన్న డెంటిస్టులు హాజరయ్యారు. దీనితో ఇది సజావుగా, విశ్వసనీయ అనుభవాన్ని అందించింది. రాబోయే రోజుల్లో, సెన్సోడైన్ డిజిటల్ క్యాంపెయిన్, ఇన్ఫ్లుయెన్సర్ సహకారాలు, స్పాట్‌పై ఇంటిగ్రేషన్లు మరియు టీవీ, రేడియో మరియు ప్రింట్‌లో కవరేజీని కలిగి ఉన్న సమగ్ర మల్టీమీడియా వ్యూహాన్ని సక్రియం చేస్తుంది. తద్వారా ఎక్కువ మంది భారతీయులు తమ నోటి ఆరోగ్యం కోసం 'మొదటి అడుగు వేయండి' అని ప్రోత్సాహాన్ని అందిస్తుంది. నోటి ఆరోగ్య సంరక్షణకు మెరుగైన అందుబాటును తీసుకువచ్చేందుకు బ్రాండ్ డెంటల్ వ్యాన్‌లను ప్రారంభించడంతో పాటు దేశవ్యాప్తంగా కార్పొరేట్ హెల్త్ క్యాంపులను నిర్వహిస్తోంది. టెక్నాలజీని ఉపయోగించి డిజిటల్ స్క్రీనింగ్ పూర్తి చేస్తుంది. ఇది వృత్తిపరమైన మార్గదర్శకత్వానికి ప్రత్యామ్నాయం కాదు. దంతవైద్యుల సలహా సిఫార్సు చేయబడింది.

కావలి-గానుగపెంట బస్సు సర్వీసు ప్రారంభం



విశాలాంధ్ర-కొండాపురం: ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఏపీ ఎస్ఆర్టిసి చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సూచనలతో కావలి డిఎం రావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పల్లె వెలుగు బస్సు గానుగ పంటకు కదిలింది. వివరాల్లోకి వెళితే కొండాపురం మండలం గానుగపెంట పంచాయతీకి ఉదయం ఎనిమిది గంటలకి ఒక సర్వీస్ కలదు. సాయంత్రం వేళ బస్సు సౌకర్యం లేక ప్రయాణికులు కొమ్మి నుండి ఏడు కిలోమీటర్లు కాలినడకన వెళ్ళవలసిన పరిస్థితులు ఉన్నాయి. దీంతో గ్రామస్తులు ఎమ్మెల్యే కి విషయాన్ని విన్నవించగా, గానుగ పంటకు రెండో సర్వీసును ఏర్పాటు చేయాలని వినతి పత్రాన్ని గ్రామస్తుల ద్వారా కావలి డిఎం కి అందజేయడం జరిగింది. వెంటనే స్పందించిన కావలి డిఎం చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి సూచనలతో రెండో సర్వీసును గానుగ పెంటకు ఏర్పాటు చేయడం జరిగింది.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం లోని పోకూరు గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ శుక్రవారం పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై మాట్లాడుతూ రైతులందరూ కూడా ప్రైవేటు దళారుల చేత మోసపోకుండా ప్రభుత్వం వారి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవలసినదిగా సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కనీస మద్దతు ధర సాధారణ రకములు (కామన్) క్వింటాకు 2,300 రూపాయలు గ్రేడ్ ఏ రకం క్వింటాకు 2320 రూపాయలకు కొనుగోలు చేస్తామని తెలిపారు. దానికి కావలసిన నాణ్యత ప్రమాణాలు వ్యర్థ పదార్థాలు, రాళ్లు, మట్టి ఒక శాతం చెడిపోయిన రంగు మారిన మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం ఐదు శాతం అలాగే తేమశాతం 17 శాతం ఉండాలని అన్నారు. ఈ పంట నమోదు ఈ కేవైసీ పూర్తయిన రైతుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. కోతకు దగ్గర వచ్చిన రైతులకు షెడ్యూలింగ్ ఇవ్వాల్సినదిగా రైతు సేవ కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్ మరియు మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి నరేంద్ర దేవ్ వలేటివారిపాలెం వారి ఆధ్వర్యంలో పోకూరు మరియు అంక భూపాలపురం గ్రామంలో ధాన్యం సేకరణ పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ ఆఫీస్ డిప్యూటీ తాసిల్దార్ బ్రహ్మయ్య, పోకూరు గ్రామ రెవెన్యూ అధికారి మనోజ్ పోకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సీఈఓ మధు, వ్యవసాయ సహాయకులు వై సుష్మ మరియు పి.నాగరాజు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ధాన్యం గిట్టుబాటు ధరపై 10న విడవలూరులో వైసీపీ ఆధ్వర్యంలో ధర్నా

విశాలాంధ్ర-విడవలూరు: రైతులు పండించిన పంట ధాన్యానికి గిట్టుబాటు ధర కావాలని మాజీ మంత్రి కోవూరు వైసిపి ఇన్చార్జ్ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాలతో ఈనెల 10వ తేదీన విడవలూరులో వైసీపీ ఆధ్వర్యంలో స్థానిక అంకమ్మ దేవాలయం సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు రైతులు ర్యాలీ నిర్వహిస్తామని అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు శుక్రవారం కొడవలూరు మండలం రాథరాజుపాలెం లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కూటమి టిడిపి పార్టీ ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసారని ఆయన విమర్శించారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో జరిగిన సంక్షేమం అభివృద్ధి తప్ప ఇంకేమీ జరగలేదన్నారు ఒక్క పెన్షన్ తప్ప మరొకటి లేదన్నారు ప్రజలకు ఇచ్చిన అమ్మఒడి అమ్మ ఒడి రైతు భరోసా నిరుద్యోగ భృతి ఏమైందని ఆయన ఆయన విమర్శించారు ప్రస్తుతం జిల్లాలో వరి కోతలు కోస్తున్నారని కోసిన ధాన్యానికి గిట్టు గిట్టుబాటు ధర లేక రైతులు విలవిలలాడుతున్నారని ధాన్యానికి పుట్టి 23 కామా 24 వేల దొర అన్నారని ప్రస్తుతం 17 18 వేలతో సరిపెడుతున్నారని గత మార్చి కి ఈ మార్చ్ కి 5000 రూపాయలు తేడా ఉందని అన్నారు ఇచ్చిన మాటకే కట్టుబడి ఉండేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేయమని ఆయన అన్నారు 2019 సంవత్సరంలో చిన్న హామీతో రైతులకు రైతు భరోసా తొలి విడత నెల్లూరు జిల్లాలోనే జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారని ఆయన తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం పేరుకు నామమాత్రంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే ఇంటికి ఒక పారిశ్రామిక వేతనం తయారు చేస్తారని మాట్లాడుతూ నియోజకవర్గంలో ఒక లక్ష పైన పారిశ్రామికులను మంచిదేనని ఆయన తెలిపారు అలాగే విద్య గురించి మాట్లాడారని కాలేజీ గత 60 ఏళ్ల క్రితం ప్రభుత్వ కళాశాల ఉందని ఆ కళాశాలలో మౌలిక వసతులు కల్పిస్తే అందరం సంతోషిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని ఐదు మండలాల వైఎస్ఆర్సిపి కన్వీనర్లు చిమట శేషగిరిరావు కాటంరెడ్డి నవీన్ రెడ్డి చెర్లో సతీష్ రెడ్డి మావులూరు శ్రీనివాసులు రెడ్డి అత్తిపల్లి అనూప్ రెడ్డి నార్త్ రాజుపాలెం సర్పంచ్ బొచ్చు సుప్రియ ఎంపీపీ గాలిజ్యోతి వైయస్సార్సీపీ నాయకులు నలుబోలు సుబ్బారెడ్డి రామారెడ్డి మల్లికార్జునరెడ్డి అల్లపల్లి భాస్కర్ శివుని నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-కావలి: కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగము ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో శుక్రవారం ఉదయం 11.30 గంటలకు మొక్కలు నాటే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ (ఇన్ ఛార్జ్) మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగము కోఆర్డినేటర్ వి.వసుంధరా దేవి మాట్లాడుతూ 2025 సంవత్సరం యొక్క ఉమెన్స్ డే థీమ్ ఆక్సెలరేట్ యాక్షన్ ప్రకారం మహిళలందరూ ఉన్నత విద్యను అభ్యసించి విద్యా రంగంలో, వైద్య రంగంలో, పారిశ్రామిక రంగంలో అత్యున్నత స్థాయిలో నిలవాలని మరియు ఉమెన్ ఇన్ టెక్నాలజీ, ఉమెన్ ఇన్ ఆస్ట్రోనాట్ విభాగాలలో కూడా ఉత్తమ ప్రతిభ చూపాలని తెలియచేసారు. స్వయం ఉపాధి కోర్సుల డైరెక్టర్ డా.ఆర్. మాల్యాద్రి మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో, కష్టపడి చదివి తమ జీవితాలను ఉన్నతంగా, ఆర్థికంగా ఉన్నతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులు మరియు కళాశాల మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులందరూ పాల్గొని స్ట్రాంగ్ ఉమెన్ - స్ట్రాంగ్ వరల్డ్, ఎంపవర్డ్ ఉమెన్ - ఎంపవర్ వరల్డ్ అంటూ నినాదాలు పలికారు.కళాశాల యాజమాన్యం విశ్వోదయ రెక్టార్ డి.వినయ్ కుమార్ రెడ్డి మరియు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్ రెడ్డి మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.

కాన్సిరాం జయంతిని జయప్రదం చేయండి



విశాలాంధ్ర-కందుకూరు రూరల్: బడుగు బలహీన వర్గాల రాజ్యాధికార ఆశయాలను రాజ్యాధికారం సాధించి నిజం చేసిన గొప్ప నాయకుడు మాన్యశ్రీ కాన్సిరాం గారి 91వ జయంతిని ఘనంగా జరుపుకుందాం అని రాడికల్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పోస్టర్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ కూడలి సెంటర్లో ఆవిష్కరించారు. కందుకూరులోని వెంగమాంబ కళ్యాణ మండపం నందు ఈనెల 15వ తారీకున జరుగుతుందని తెలిపారు. పోస్టు ఆవిష్కరణ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ ఎండ్లూరి బాలు, బెజవాడ కొండయ్య, న్యాయవాది ముప్పవరపు కిషోర్, ఏపిడి అసోషియేషన్

TATA

టాటా క్యాపిటల్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: టవర్-ఎ, 11వ అంతస్తు, పెనిసుల బిజినెస్ పార్క్, గన్‌పత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013, ఇండియా.

CIN No. U65990MH1991 PLC060670

అనుబంధం-4

(రూల్-8(1))

స్వాధీనతా ప్రకటన

ఏదైతే, టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిఎల్"), (టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క ట్రాన్స్‌ఫెరీ ("టిసిఎఫ్ఎస్ఎల్") కంపెనీల చట్టం, 2013 ("సదరు స్కీమ్") యొక్క సెక్షన్ 65 మరియు ఇతర వర్తించు నియమాలతో చదువబడే సెక్షన్లు 230 నుండి 232 యొక్క నియమాల క్రింద ట్రాన్స్‌ఫెరర్స్ గా టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("టిసిఎఫ్ఎస్ఎల్") మరియు ట్రాన్స్‌ఫెరీగా టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిఎల్") మధ్య అంగీకరించిన స్కీమ్ ఆఫ్ అరేంజిమెంట్ ఆధారంగా, నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, (ఎన్‌సిఎల్‌టి), ముంబయి బ్రాంచి వారిచే జారీచేయబడిన తేది 24 నవంబర్ 2023 నాటి ఆదేశాల ఆధారంగా ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (ఇందు తదుపరి "చట్టం"గా పేర్కొనబడును) యొక్క సెక్షన్ 13(2) క్రింద మీకు అనగా., రుణగ్రహీత/ తాకట్టుదారులు/ హామీదారులు, 1. మెసర్స్ ఓం సాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ & సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత, తాకట్టుదారు& హైపోతికేటర్), మరియు 2. పి. కనకారావు (హామీదారు/ తాకట్టుదారు), 3. కనక లక్ష్మి పిల్లి (హామీదారు), 4. జగన్‌మోహన్ రావు వద్లాని (హామీదారు), 5. పి. ఫణిరాజ్ (హామీదారు)లకు తేది: 16 డిసెంబర్ 2024న జారీచేసి డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు 20 నవంబర్ 2024 నాటికి మొత్తాలు **రూ.3,87,43,364.38 పై.లు (రూపాయలు మూడు కోట్ల ఎనభై ఏడు లక్షల నలభై మూడు వేల మూడు వందల అరవై నాలుగు మరియు ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే)** లను సదరు నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులు, మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, ఇందు దిగువ వివరించిన ఆస్తిని 05 మార్చి 2025 న స్వాధీనంచేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీత/తాకట్టుదారు/హామీదారులు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, టాటా క్యాపిటల్ లిమిటెడ్ ("టిసిఎల్")(టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ("టిసిఎఫ్ఎస్ఎల్" యొక్క ట్రాన్స్‌ఫెరీ)కు 24 జనవరి 2025 నాటికిగల మొత్తాలు **రూ.4,00,21,903.18పై.లు** (రూపాయలు నాలుగు కోట్ల ఇరువై ఒక వేల తొమ్మిది వందల మూడు మరియు పద్దెనిమిది పైసలు మాత్రమే)లను చెల్లించు తేదీ వరకు తదుపరి వడ్డీ, చార్జీలు, ఖర్చులు మొ॥వాటితోసహా చెల్లించుటకు లోబడి ఉంటుంది.

(సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలపై రుణగ్రహీతలు దృష్టిసారించవలసిందిగా కోరబడుచున్నది)

షెడ్యూలు-ఎ

సెక్యూర్డ్ అసెట్స్ వివరణ

దిగువ వివరించిన ఆస్తి యొక్క మొత్తం భాగం:

ఐటెం-1: తాకట్టుదారు మెసర్స్ ఓంసాయి ప్రొఫెషనల్ డిటెక్టివ్ & సెక్యూరిటీ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా డాక్యుమెంట్ సంబరు: 4863/2009

ఆంధ్రప్రదేశ్, నెల్లూరు జిల్లా, నెల్లూరు టౌన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కింద లక్ష్మీనగర్, డోర్ నం.1660 దగ్గర, వార్డ్ నం.27/I లో 355.555 చదరపు గజాల కొలత, సర్వే నం.లు 839, 840లో ఆమోదం పొందిన లేఅవుట్ ప్లాన్‌లో ప్లాట్ నం.37 మొత్తంగా.

సర్వే/డోర్/పట్టా/ఖాతా నం.	సర్వేనం.లు 839, 840
ప్లాట్ నం........../ప్లాట్ నం.	ప్లాట్ నం.37
ఆస్తి కొలతలు/ విస్తీర్ణం	355.555 చదరపు గజాలు
లొకేషన్/ల్యాండ్-మార్క్/ ఏరియా, బస్తీ పేరు	లక్ష్మీనగర్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధి, నెల్లూరు టౌన్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్
సిటీ/ జిల్లా	శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు) జిల్లా,
సరిహద్దులు: ఉత్తరం:	ప్లాట్ నం.36
దక్షిణం:	ప్లాట్ నం.38
తూర్పు:	30 అ॥ల వెడల్పు లేఅవుట్ రోడ్డు
పడమర:	ప్లాట్ నం.23

ప్రదేశం: నెల్లూరు
తేది: 06.03.2025

సం/- అధీకృత అధికారి
టాటా క్యాపిటల్ లిమిటెడ్ తరపున

మహిళల గౌరవాన్ని పెంపొందించే చిత్రాలు ప్రదర్శన

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా యస్పి ఆదేశాల మేరకు, ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సౌజన్య, టౌన్ డీఎస్పీ సింధు ప్రియల అధ్వర్యంలో దాదాపు 200 మంది స్కూల్ విద్యార్థులతో పలు చిత్రాలు ప్రదర్శించారు. ప్రజా సేవ, పోలీస్ శాఖ పట్ల మక్కువ, మహిళల గౌరవాన్ని, అభ్యున్నతిని పెంపొందించే పలు ప్రేరణ కలిగించే సినిమాలను ప్రదర్శించారు. ప్రస్తుతం మనం టెక్నాలజీ యుగంలో ఉన్నామని, స్మార్ట్ మొబైల్స్ ఎక్కువగా వాడవద్దని, అనాథరైజ్డ్ యాప్స్ మొబైల్‌లో వచ్చే లింకులు నొక్క వద్దని అవగాహన కల్పించారు. స్వీయ రక్షణ మెళకువలు, మానసికంగా శారీరకంగా ధృఢంగా ఉండేందుకు సూచనలు. నూతన చట్టాల పై అవగాహన బాల్య వివాహాలు, పోలీస్ హెల్ప్ లైన్, డయల్ 100/112, ఉమెన్స్ సేఫ్టీ యాప్ గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పీఎస్‌సిఐ సుబ్బారావు, డీఈస్ సీఐ నాగేశ్వరమ్మ, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాతని జిల్లా కార్యాలయం నందు సేవలందిస్తున్న మహిళ అధికారులు ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు, జిల్లా జనరల్ సెక్రెటరీ కమల్ కిరణ్ గౌరవ అధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించడం జరిగింది. వైద్య,ఆరోగ్య శాఖలో వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా నిజాయితీ కలిగిన మంచి అధికారిణిని డాక్టర్ సుజాతని మహిళా దినోత్సవ సందర్భంగా సత్కరించుకోవడం చాలా సంతోషంగా ఉంది అని ఏపి హంస అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత చేతుల మీదుగా ఆఫీసు నందు సేవలందిస్తున్న మహిళా అధికారులు మహిళా ఉద్యోగులు అందర్నీ ఘనంగా సత్కరించి గుర్తింపు పొందిన సంఘముగా ఏపీ హంస ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖలో మహిళా అధికారులు ఉద్యోగులకు ఎలాంటి సమస్య వచ్చినా వారికి అండగా ఉండేందుకు ఏపీ హంస అసోసియేషన్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి కనక రత్నం, డిపిఎంఓ డాక్టర్ రమేష్, జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ సహన, ఎన్ఆర్పి నోడల్ ఆఫీసర్ డాక్టర్ శివరాముడు, జిల్లా ఎపిడిమిక్ అధికారి డాక్టర్ ఎస్ భాస్కర్, రిటైర్డ్ మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు, ఏపీ హంస జిల్లా ట్రెజరర్ మజార్, గౌరవ సలహాదారులు అరవ పరిమళ, జిల్లా వైస్ ప్రెసిడెంట్లు మురళి, నాగరాజు, జిల్లా మహిళా వింగ్ సెక్రటరీ సుకన్య, ఇందుకూరు పేట తాలూకా ప్రెసిడెంట్ అరుణ రాణి, జిల్లా నాయకులు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మండలపరిషత్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా ప్రజాపరిషత్ ఉపముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు ఆకస్మికంగా తనిఖీచేశాడు. మండలంలో జరుగుతున్న 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, గ్రామాలలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ సర్వేల తీరును పరిశీలించి అవసరమైన సూచనలు చేశాడు. పై కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం, పంచాయితీరాజ్ ఏఈ శ్రీనివాసులు, పరిపాలన అధికారి గోవిందరావు, సీనియర్ సహాయకుడు నవీన్, జూనియర్ సహాయకురాలు సరిత, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో దూదేకులకు అవకాశం కల్పించాలి

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: నూర్ భాషా దూదేకులకు చట్టసభల్లో ప్రభుత్వం అవ కాశం కల్పించాలని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల బీసీ ముస్లిం సంక్షేమ సంఘం నాయకులు కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం కోస్తాంధ్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్.ఖాదర్ బాషా మాట్లాడారు. శాసన సభ్యుల కోటాలో, శాసన మండలి ఎన్నికల జరుగుతున్న సందర్భంగా తమకు అవకాశం కల్పించాలని కోరారు. టిడిపి ప్రభుత్వం స్థాపించినప్పటి నుంచి, ఇప్పటి వరకు టిడిపి విజయానికి తాము కృషి చేశామని తెలిపారు. గతంలో జరిగిన దూదేకుల గర్జన సభలో తమకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పిస్తామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలిపారు. ఆ హామీను నెరవేర్చేల సీఎం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.బాబర్ జాన్, నాయకులు ఖాజావలి కాజా మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ హాస్పిటల్ అయిన అపోలో హాస్పిటల్ నెల్లూరులో సీనియర్ పల్మనాలజిస్ట్ గా పనిచేస్తున్న డాక్టర్ శ్రావణిరెడ్డి, కొవ్వూరు ఏపీ ఎస్పీడీసీఎల్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఎం.తేజశృతి మరియు ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి. చంద్రజ్యోతి లను ఆహ్వానించి ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మహిళల ప్రాధాన్యత, వారి ఆవశ్యకత, వారి ఎంపవర్మెంట్ వంటి వాటిగురించి ఇంజనీరింగ్ విద్యార్థులకు తెలియజేశారు. ఇంకావారు మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు సొసైటీలో స్త్రీ పాత్ర ఎంత విలువైనదో వివరించారు. ఎంతో ఓపికతో అన్ని యాజమాన్యాలను ముందుకు నడుపుకుంటూ పోతూ ఒక చక్కని మెరాకల్స్‌ని అందిస్తున్నారని, మీరుకూడా అలాగే సమాజ స్థాపన కోసం తోడ్పడాలని ఇంజనీరింగ్ విద్యార్థులకు తెలిపారు. పై కార్యక్రమంలో కళాశాల ఏఓఆర్పి రమణారెడ్డి, ఉమెన్ ఎంపవర్మెంట్ అన్ని డిపార్ట్మెంట్ల కోఆర్డినేటర్స్, మహిళా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఇంజనీరింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

రైతు సేవా కేంద్రల ద్వారా ధాన్యం కొనుగోలుపై అవగాహన

విశాలాంధ్ర-గుడ్లూరు: గుడ్లూరు మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన మరియు మండలములోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకుల అధ్యక్షతన రైతు సేవా కేంద్రాల ద్వారా వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల ద్వారా వరి ధాన్యం అమ్ముకోవాలసినదిగా మనవి. రైతులు దళారుల మాటలు విని తక్కువ రేట్లకు అమ్ముకోవాలసిన అవసరంలేదని, వరి సాధారణ రకము క్వింటా ఒక్కింటికి రూ.2,300 మరియు గ్రేడు-ఎ రకము క్వింటా ఒక్కింటికి రూ.2,320 లకు నిరభ్యంతరంగా అమ్ముకోవచ్చును అని తెలియజేశారు. పిఏసిఎస్ గుడ్లూరు సీఈఓ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర నిభందనలకు అనుసరించి ఉంటుంది. వ్యర్థ పదార్థములు, మట్టి, రాళ్ళు, పెళ్ళలు, చెత్త, తాలు, చెడిపోయిన, రంగుమారిన, మొలకెత్తిన, పురుగులుతిన్నధాన్యం, పరిపక్వం కాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన గింజలు మరియు తేమ శాతం ఆధారముగా నిర్ణయించబడుతుందన్నారు. తదుపరి గుడ్లూరు డీటీ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ధాన్యం అమ్ముకోదలచినవారు తప్పనిసరిగా తమ పంట ఈ.పంట మరియు ఈ - కేవైసి తప్పనిసరిగా చేయించుకున్నవారు మాత్రమే అర్హులన్నారు. తదుపరి పి ఏసిఎస్ దారకానిపాడు సీఈఓ. దాసు మాట్లాడుతూ మేము మీ పంట పొలాలకు వచ్చి కొనుగోలు చేసెదమని మనవి చేశారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతు లకు అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని సిద్ద వరం, జోరెపల్లి, రాపూరులో రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల అవగాహన కార్యక్రమం జరిగిందని రాపూరు మండల వ్యవసాయ అధికారి సోము సుందరం తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సిద్దవరం, జోరెపల్లి, రాపూరు లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అవగాహన కార్యక్రమం జరిగిందని అందులో భాగంగా రాపూరు తహసీల్దారు, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారి పాల్గొన్న కార్యక్రమంలో వరి పంట సాగు చేసే రైతులందరూ వరి కోత తర్వాత ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వివరము లను నమోదు చేసుకోవలేనని సూచించారు.

ట్రై సైకిల్ పంపిణీకి ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-గుడ్లూరు: మండల కేంద్రమైన గుడ్లూరు హైస్కూల్లో ఈనెల తొమ్మిదవ తేదీన దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనిగార్ల నాగరాజు తెలిపారు. హైస్కూల్లో జరుగుతున్న ఏర్పాట్లను మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పరిశీలించారు. ప్రజాసేవ ధ్యేయంగా విపిఆర్ ఫౌండేషన్ జిల్లాలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, ఇందులో భాగంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు సహకారంతో దివ్యాంగులకు ట్రై సైకిల్ పంపిణీ కార్యక్రమం చేయనున్నారు. మండల కేంద్రమైన గుడ్లూరు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమంలో 150 మంది దివ్యాంగులకు ట్రై సైకిలు పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి, గుడ్లూరు మండల పార్టీ కన్వీనర్ నాగరాజు, ఫౌండేషన్ సభ్యులు ట్రై సైకిల్ పంపిణీ కి ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు.

పిల్లలను స్వేచ్ఛాయుత వాతావరణంలో పెంచాలి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: నారాయణ ఇంజనీరింగ్ కళాశాల నందు "కహానియోన్ కా కారవాన్ - 2025" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నారాయణ పాఠశాలల కిండర్ గార్డెన్ చిన్నారులు పాల్గొని ఈ విద్యా సంవత్సరం నందు వారు నేర్చుకున్న కథలను విన్నూత్నముగా ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. బిందు మీనన్, నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందు మీనన్ మాట్లాడుతూ పిల్లలు తమ ఆలోచనలు, భావాలను, ఉద్దేశాలను వ్యక్త పరిచే స్వేచ్ఛను, అవకాశాలను కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ఆదిశగా తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని ఆమె కోరారు. దీనితో పాటు ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవము ను పురస్కరించుకొని కేక్ కట్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వి.విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్య సంస్థల యందు చదువుతున్న పిల్లలకు చదువుతో పాటు ఆల్ రౌండ్ డెవలప్మెంట్ కొరకు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రవి వర్మ, శ్రీధర్, రమణా రెడ్డి, డీన్ నరేంద్ర, ఆర్ ఐ అదిశేషయ్య, సెంట్రల్ ఆఫీసు ఆర్ అండ్ డి హెడ్స్ అరబీ, స్రవంతి, సాఫ్ట్ స్కిల్ హెడ్ సాధిక్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపల్స్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్స్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్, అధునాతన భద్రత మరియు ప్రీమియం సౌకర్యంతో, హైలక్స్ బ్లాక్ ఎడిషన్ ఆన్ మరియు ఆఫ్-రోడ్ రెండింటిలోనూ సాటిలేని డ్రైవింగ్ విశ్వాసాన్ని నిర్ధారిస్తుంది. హైలక్స్ బ్లాక్ ఎడిషన్ ధర రూ. 37,90,000 ఎక్స్-షోరూమ్ (ఎక్స్-షోరూమ్ స్థాయిలో ధర దేశవ్యాప్తంగా ఒకే విధంగా ఉంటుంది) ఆటో-డిమ్మింగ్ రియర్-వ్యూ మిర్రర్ ఫంక్షన్ కోసం ఎలక్ట్రోక్రోమిక్ ఇన్‌సైడ్ రియర్ వ్యూ మిర్రర్ (ఐఆర్‌విఎం) సురక్షితమైన పార్కింగ్ సహాయం కోసం ఆడియో డిస్‌ప్లేతో రివర్స్ పార్కింగ్ కెమెరాతో ఆవిష్కరణ గురించి టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "టొయోటా వద్ద ఎప్పటికప్పుడు మెరుగైన కార్లను అందించాలనే మా నిబద్ధత మా కస్టమర్ల వైవిధ్యమైన చలనశీలత అవసరాలు మరియు ప్రాధాన్యతలను లోతుగా అర్థం చేసుకోవడంలో ముందుంటుంది. దేశంలోని అన్ని టొయోటా డీలర్‌షిప్‌లలో టొయోటా హైలక్స్ బ్లాక్ ఎడిషన్ కోసం బుకింగ్‌లు ఇప్పుడు కస్టమర్ల కోసం తెరిచి ఉన్నాయి. డెలివరీలు మార్చి 2025 నుండి ప్రారంభం కానున్నాయి. కస్టమర్లు టొయోటా యొక్క వర్చువల్ షోరూమ్ ద్వారా హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను అన్వేషించవచ్చు,. మరిన్ని వివరాల కోసం, మీ సమీపంలోని టయోటా డీలర్‌షిప్‌ను సందర్శించండి లేదా https://www.toyotabharat.com/ కు లాగిన్ అవ్వాలని తెలిపారు.

కోవూరు నియోజకవర్గాన్ని టిడ్కో పరిధిలో చేర్చండి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: సెమి అర్బన్ ప్రాంతమైన కోవూరు నియోజకవర్గాన్ని టిడ్కో పరిధిలో చేర్చాలన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. శుక్రవారం శాసనసభలో ప్రభుత్వ పక్కా గృహాలకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గ పరిధిలో 8,660 మంది పక్కా గృహాల కోసం దరఖాస్తు చేశారని కోవూరు మండలం పడుగుపాడు, విడవలూరు మండలం చౌకిచర్ల, కొడవలూరు మండలం చంద్రశేఖర పురంతో పాటు బుచ్చి పట్టణ పరిధిలో వున్న ప్రభుత్వ భూములలో పేదలకు పక్కా గృహాలు కేటాయించాలని కోరారు. కోవూరు నియోజకవర్గం నుడా పరిధిలో వున్న విషయాన్ని దృష్టిలో వుంచుకొని టిడ్కో పరిధిలో చేర్చాలని ఉపసభాపతి ద్వారా ఆమె మంత్రి నారాయణకి విజ్ఞప్తి చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-మనుబోలు: ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో జలజాక్షి, ఉప తహసిల్దార్ బషీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి జహీర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం సాధారణంగా 19,550 రూపాయలు పుట్టికి నిర్దేశించడం జరిగిందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం 19720 రూపాయలు నిర్దేశించిందని నాణ్యత ప్రమాదాలకు లోబడి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి ధాన్యం సేకరించడం జరుగుతుందని, కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కందుకూరు శ్రీ రామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమాణి శ్రీ పూజని, ఆర్టీవో టీవీఎన్ లక్ష్మీని, మున్సిపల్ కమిషనర్ కే.అనూషని ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు ఉన్నత ఉద్యోగాలు చేస్తూ విధి నిర్వహణతో పాటు, సమాజ సేవ, కుటుంబ బాధ్యతలు నిర్వహించటం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ తరఫున మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ, జాయింట్ సెక్రెటరీ జయవరపు కనకమహాలక్ష్మి, సొసైటీ అడ్వైజర్ రవ్వా వెంకట సాయిలక్ష్మి, సొసైటీ సభ్యులు గుర్రం మనస్విని, జయవరపు కిషోర్, శ్రీ కోదండ రామాలయం మెంబర్ గుర్రం చిన్న అల్లూరయ్య పాల్గొన్నారు.

వైద్య ఆరోగ్య కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

విశాలాంధ్ర-గుడ్లూరు: గుడ్లూరు లోని వైద్య ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ కార్యక్రమాలు జరిగినవి. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు, క్విజ్‌లు, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో నెగ్గిన ఉద్యోగులకు ఎంపీడీవో చేతుల మీదుగా గిఫ్ట్ లను ఇవ్వడం జరిగినది. ఈ సందర్భం గా జరిగిన సమావేశంలో, వైద్యాధికారి పి.మారుతీరావు, యునాని డాక్టర్ విమల, ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సమానత్వం, స్వేచ్ఛ, విద్య, సమాజంలో గౌరవం, బాలికల వివాహాలు, బాలికల ఉన్నత చదువులు గురించిన విషయాలు మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేశ్వరరావు, వైద్య అధికారి పి.మారుతీరావు, యునాని డాక్టర్.విమల సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఎన్ఎమ్‌లు, ఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్‌లు, సిహెచ్ఓ భాస్కరరావు, వరలక్ష్మి, హెచ్‌వి సారమ్మలు పాల్గొనడం జరిగినది.

విద్యుత్ భవన్‌లో మహిళ దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: విద్యుత్ భవన్ లో ముందస్తు మహిళ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించినరు.కార్యాలయం నందు మహిళ ఉద్యోగుల సమక్షంలో ఘనంగా ముందస్తు మహిళ దినోత్సవం వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఎస్ఈ వి.విజయన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మహిళ ఉద్యోగులందరికి ముందస్తు అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు విద్యుత్ రంగంలో చక్కగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారు గృహిణి గా అన్ని పనులు చేస్తూ అలాగే సంస్థ లో విధినిర్వహణ లో మంచిపేరు తెచ్చుకుంటు రెండు పనులు బ్యాలెన్స్ చేసుకుంటూ ఉంటారని ఇది ఒక్క మహిళకే సాధ్యమని తెలిపారు. ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తేనే దేశ ఆర్థిక పరిస్థితి కూడ మెరుగ్గా ఉంటుందనిఅన్నారు. మహిళ ఉద్యోగస్తులు అందరికీ వంటల కార్యక్రమం పెట్టడం జరిగింది. ఈ వంటల కార్యక్రమంలో మహిళ ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యుత్ భవన్ లోని మహిళలు మాట్లాడుతూ ఇంత చక్కగా ఏర్పాట్లు చేసిన ఎస్ఈకి ప్రత్యేక ధన్యవాదతాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ (సూర్య ఘర్ నోడల్ ఆఫీసర్) శేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ ఎం.శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రూరల్ ఏ.సోమశేఖర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ ఏ. విజిత మరియు అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ మరియు విద్యుత్ భవన్‌లోని మహిళ ఉద్యోగులందరు పాల్గొన్నారు.

అక్రమ లేఔట్లపై ఉక్కుపాదం: నుడా ఛైర్మన్

విశాలాంధ్ర-కావలి: అక్రమ లేఔట్ లపై ఉక్కుపాదం మోపుతానని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం నాడు ఆయన కావలి పట్టణంలోని ఎమ్ఐ జి లేఔట్‌ను సందర్శించారు. అనంతరం పోలీస్ అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు గత వైకాపా పాలనలో భూ కుంభకోణాలు విపరీతంగా జరిగాయన్నారు. జిల్లాలో ఎక్కువ అక్రమాలు జరిగింది కావలిలోనే అని అన్నారు. కావలి పురపాలక పరిధిలో 700 కోట్ల రూపాయలు విలువైన 128 ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జా చేశారన్నారు. వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు కావలి ఎమ్మెల్యే తో కలిసి ప్రత్యేకంగా చర్చిస్తామన్నారు. అక్రమ లేఔట్ లో దారులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భూ యజమానుల దగ్గర నుంచి రెండు రూపాయల వడ్డీతో అసలు కలిపి చెల్లించేలా కృషి చేస్తామన్నారు. ఎంఐజి లేఔట్ లో అన్ని వస్తువులు కల్పిస్తామన్నారు. తాను ఎప్పుడూ ఎవరికి లొంగనని రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ, ఆర్డీవో వంశీకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, టిడిపి పట్నం అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, టీడీపీ సీనియర్ నాయకుడు బావనాసి సురేష్, టిడిపి నాయకులు, అధికారులు ఆయన వెంట ఉన్నారు.

మహిళల మౌలిక సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమిద్దాం

విశాలాంధ్ర-కావలి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కావలి 8వ వార్డు మున్సిపల్ హైస్కూల్లో స్త్రీ విముక్తి సంఘటన ఆధ్వర్యంలో సభని నిర్వహించాము. సభలో స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ శ్యామల మాట్లాడుతూ 150 సంవత్సరాల తర్వాత కూడా మహిళల పరిస్థితి ఎలా ఉంది? అని మనం పరిశీలిస్తే పేద, మధ్యతరగతి మహిళలు ఏదో ఒక పని చేస్తే తప్ప కుటుంభం పరిస్థితి వ్యవసాయం, షాపింగ్ మాల్స్, విద్య - వైద్యం, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అతి తక్కువ వేతనాలకు పని చేస్తూ శ్రమ దోపిడీకి గురవుతూ ఏ హక్కులు లేకుండా కుటుంబం- ఉద్యోగ బాధ్యతల్ని బ్యాలెన్స్ చేసుకుంటూ ఒత్తిడికి గురవుతూ శ్రమ చేస్తూ జీవిస్తున్నారు. చిన్న ఉద్యోగుల దగ్గర నుండి పెద్దపెద్ద పదవుల్లో ఉన్న మహిళల వరకు లైంగిక వేధింపులు, హింసాత్మక దాడులకు గురవుతున్నారు. మొన్నటి నిర్భయ నుండి నేటి కలకత్తా డాక్టర్ వరకు పసిపిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు మహిళలు అత్యాచారాలకు, హత్యలకు గురవుతున్నారు. నిన్న శివరాత్రి రోజున కేంద్ర సహాయ మంత్రి రక్షా ఖడ్సే (మహారాష్ట్రలోని) కూతురు పోకిరిల వేధింపులకు గురైంది. కేంద్రమంత్రి ఆడబిడ్డలకే రక్షణ లేని పరిస్థితి ఉంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి? అని స్త్రీ విముక్తి సంఘటనగా మేము ప్రశ్నిస్తున్నాం. వీటికి కారణాలైన సెల్ ఫోన్స్ లోని పోర్న్ సైట్స్, టీవీ, సినిమాల్లో అశ్లీల ప్రోగ్రామ్స్ ని నిషేదించాల్సిన బాధ్యత - మద్యం, డ్రగ్స్ గంజాయిలని ఆపాల్సిన బాధ్యత మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై లేదా? ప్రజలందరూ ఆలోచించాలని ముగించారు. రిటైర్డ్ హెచ్ఎం సత్యనారాయణ, మహిళా అభ్యుదయ వాది ఉమా రాజేశ్వరి, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగి కోటి రెడ్డి, ఇంగ్లీష్ టీచర్ లక్ష్మీ పావని పాల్గొని మాట్లాడారు. ఇన్చార్జి హెచ్ఎం రాఘవేంద్రరావు అధ్యక్షత వహించారు. ఎల్.శ్యామల జిల్లా కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు క్రీడా పోటీలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్/కందుకూరు: ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 7, 8 తేదీల్లో విద్యార్థినులు, మహిళా బోధకుల కోసం ప్రత్యేక క్రీడా పోటీలు నిర్వహించారు. క్యారమ్, చెస్, టగ్ ఆఫ్ వార్, ఖోఖో, త్రోబాల్, టెన్నికాయిట్ వంటి క్రీడలు నిర్వహించగా, ఇవాళ జరిగే పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు రేపటి ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. కళాశాల కరస్పాండెంట్ డా. కె.రామయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో మహిళలకు గల విలువను గుర్తించి, ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. కళాశాల సాంకేతిక సంచాలకుడు డా. కె.విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలు సమాజంలో కీలక పాత్ర పోషించేవారు మరియు వారి ఆత్మవిశ్వాసం, శక్తి ప్రతి రంగంలో మేధావులు, నాయకులుగా మిగిలిపోయేలా చేస్తుందన్నారు. క్రీడా పోటీలను అకడమిక్ ఇంచార్జ్ మీరవలి మరియు ఎంబీఏ విభాగాధిపతి డా. కె.పావని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. రేపటి ఫైనల్స్‌లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.

రెండోరోజు మహిళా దినోత్సవ క్రీడలు

విశాలాంధ్ర-బ్యూరో నెల్లూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని 2వ రోజు ఏపీ ఎన్‌జీజీఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మహిళా విభాగం చైర్పర్సన్ ఉదయగిరి చిన్నమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఏ సి సుబ్బా రెడ్డి లో నిర్వహించడం జరిగింది. ఈ దినోత్సవ వేడుకలను జిల్లా పరిషత్ సిఈఓ విద్యారమ జెండా ఊపి రంగవల్లులు ను ప్రారంభించారు ఏపీ ఎన్‌జీజీఓస్ అసోసియేషన్ తరపున ఆటల పోటీలు నిర్వహించడం చాలా మంచి సంప్రదాయమని నెల్లూరు జిల్లాలో ఎండను కూడా లెక్కచేయకుండా ఇంత అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని జిల్లా పరిషత్ సిఈఓ విద్యారమ కొనియాడారు. రెండు రోజులు మహిళలు ఉత్సాహంగా ఆడుకోవటానికి సెలవులు మంజూరు చేసిన నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రెండురోజులు పాటు కలెక్టర్ అనుమతితో స్టేడియం ను ఇచ్చిన డీఎస్‌డిఓ యతిరాజ్‌కి వారి సిబ్బందికి పిఈటిలకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన మహిళా ఉద్యోగులకు అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులకు వారి కార్య వర్గ సభ్యులకు ఈ కార్యక్రమునకు పూర్తి సహకారం అందించిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు ఇంకా సహాయాలు సహకారులు అందించిన ప్రతివక్కరికి ఏపిఎన్‌జిజిఓ అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నెల్లూరు జిల్లా ఎన్‌జిఓ నాయకులు మన్నేపల్లి పెంచలరావు, రామకృష్ణ, ఆంజనేయవర్మ, కరుణమ్మ, పెంచలయ్య, ప్రసాద్ రెడ్డి, కృష్ణం రాజు, సతీష్ బాబు, కిరణ్ కుమార్, రాజేంద్ర ప్రసాద్, విజయకుమార్, కృష్ణకుమార్, సువర్ణ, స్వర్ణలత, నవోదయ, రామకృష్ణ రెడ్డి, మార్కండేయులు, సురేష్, చెంచయ్య, మధు, మురళి, షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.